31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం 27 మే 2026 పేజీలు : 8

## మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయం

◆పెట్రోల్,డీజిల్ పై విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించాలి

◆బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 : మళ్లీ కేసిఆర్ సీఎం కావడం ఖాయమని, పెట్రోల్, డీజిల్పై విధిస్తున్న వ్యాట్ ను తగ్గించాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, సమన్వయ కర్త, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్తో కలిసి బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్

2లో

## పశువుల అక్రమ రవాణాపై నిఘా..

◆హుజురాబాద్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం



చురకలు ప్రతినిధి,హుజురాబాద్ మే 26 : హుజురాబాద్ పరకాల క్రాస్ రోడ్డు వద్ద పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి,భద్రతా చర్యలపై సిబ్బందితో సమీక్షించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. జిల్లా సరిహద్దుల గుండా పశువుల అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి, పగలు తేడా లేకుండా వచ్చే భారీ కంటైనర్ వాహనాలను, ఇతర అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో స్థానిక ఇన్స్పెక్టర్ కరుణాకర్ తో పాటు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

◆అధికారులు యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలి

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 : ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, జిల్లా పౌరసరఫరాల అధికారులతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సీజన్ వరి ధాన్యం అధిక దిగుబడి వచ్చిందని 10 నుండి 15 శాతం వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బ్యాలెన్స్ ఉందని 10 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసి మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు వి ముల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటివరకు దాదాపు 80 శాతం వరిధాన్యం కొనుగోళ్లు పూర్తయినందున ఇందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మిల్లర్లకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో సమన్వయంతో రాబోయే రోజుల్లో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 9441 కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు వరకు 4.59 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వచ్చిందని 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 4వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన ధాన్యానికి సరిపడే గోదాములు అందుబాటులో ఉన్నాయని అంచనాలకు మించి ధాన్యం వస్తే జిల్లాలోని ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, పెద్దపెల్లి లోని గోదాములకు తరలించాలన్నారు.ముఖ్యంగా మిల్లుల వద్ద వచ్చిన

2లో

## ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి

◆రైస్ మిల్లుల వద్దా ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

◆ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్



చురకలు విలేకరి, మల్లాపూర్, మే 26 : మల్లాపూర్ మండలం కుస్థాపూర్ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్లను ప్రజావాణి ఫిర్యాదులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించి 10 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యం తో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని

2లో

### కేంద్రీయ విద్యాలయానికి

## నర్సింగాపూర్‌లో స్థలం కేటాయింపు

◆జగిత్యాలను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడం లక్ష్యం

◆రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 : జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి నర్సింగాపూర్ శివారులోని సర్వే నెంబర్ 437లో స్థలం కేటాయించినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి నర్సింగాపూర్ లోని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించ తలపెట్టిన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఇన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయాన్ని నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం 6ఎకరాల స్థలాన్ని సర్వే నెంబర్ 437లో

2లో

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 26 :** కమాన్‌పూర్ మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మెహరాజ్ ఖాన్ కమాన్ పూర్ ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ గ్రామ ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ కలిమోద్దీన్, ఇస్లాం నగర్ యూత్ ప్రెసిడెంట్ అఫ్రోజ్ ఖాన్, షైక్ అస్మత్,షోబ్, బబ్లు, అబ్రోజ్, అవెజ్, సోను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారుల తో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా ఫీల్డ్ పై పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీకాంత్, ఎంపివో, జగదీష్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## దుద్దెనపల్లిలో యువకుడి ఆకస్మిక మృతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 26 :** సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో మంగళవారం కొండపర్తి కిషన్ (25) అనే యువకుడు ఆకస్మికంగా మృతి చెందాడు. వడదెబ్బతో అతను మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కిషన్ మృతితో దుద్దెనపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు బంధువులు రోధించిన తీరు పలువురిని కలచివేసింది. కిషన్ మృతికి పలువురు సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. గుర్రం వెంకట్ అంబాల అనిత తదితరులు కిషన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## వడదెబ్బతో సింగపూర్‌లో ఒకరి మృతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 26 :** హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో నీరటి రమేష్ అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందాడు. రెండు రోజులుగా పనుల నిమిత్తం ఎండలలో బాగా తిరగడం వల్ల మంగళవారం అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు తెలిపారు. బాధితుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కోరుట్ల పురపాలక సంఘంలో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**-పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ : జువ్వాడి నరసింగరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 26 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘ పరిధిలో మంగళవారం చీరలపంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని 33 వార్డులలో తెలుపు రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మహిళలకు చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా, వాటి అమలులో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యం లో ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళల ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతిమహిళకు చీరలు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయా లని ఆయన సూచించారు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు పారదర్శ కంగా అమలు కావాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కోవాలని కోరారు.కార్యక్రమానికి హాజరై న మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్,కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది,ప్రజాప్రతి నిధులు,మహిళలు స్థానికనాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి...**ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగల పార్టీలు అని, రైతుల సమస్యలను పక్కదోవ పట్టించాలనే నెపంతో కాంగ్రెస్ పార్టీ పెట్రోల్, డీజిల్ తగ్గించాలని ధర్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పైన వ్యాట్ 10శాతం తగ్గించాలని, రాష్ట్రంలో ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనలకు అనుగుణంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నామని, దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పార్టీ బలో పేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరిని సభ్యత్వ నమోదు చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి దశాబ్ద కాలంగా మాజీ శాసన సభ్యులు విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ కృషి చేశారన్నారు. జగిత్యాలలో స్వార్థ ప్రయోజన రాజకీయాలతో పార్టీ వీడే పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో వివక్షకు గురి కావడంతో, తెలంగాణ రాష్ట్ర పునః వైభవం కేసీఆర్ తోనే సాధ్యమని బిఆర్ఎస్ చేరానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లో అవకాశం ఇచ్చిన కేసీఆర్ కు రుణపడి ఉంటానన్నారు. కేసీఆర్ పోరాటం తోనే తెలంగాణ కల సాకారం అయిందని, దశాబ్ద కాలం కేసీఆర్ రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, నీటి వనరుల సౌకర్యం కల్పించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండు పదవుల పై ప్రయాణం చేసే వారు తాత్కాలిక లాభం పొందినా, వారి భవిష్యత్ ఎటు కాకుండా పోతారన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు, యువత, మహిళలు అసంతృప్తితో ఉన్నారని, పెట్రోల్, డీజిల్ మీద దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ లో వ్యాట్ పన్నులు విధిస్తున్నారని, పెట్రోల్, డీజిల్ పెంపు పై పోరాటం చేయడంతో పాటు ప్రజల పై భారం తగ్గించేందుకు వ్యాట్ పది శాతం తగ్గించుకోవాలన్నారు. ఈ సమావేశంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ మున్నా, అయిల్నేని వెంకటేశ్వర రావు, కౌన్సిలర్లు, సర్పంచులు వివిధ గ్రామాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## మరింత వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**ధాన్యం అన్లోడింగ్ చేయుటకు హమాలీల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మిల్లర్లకు సూచించారు.అన్ని శాఖల అధికారులు,మిల్లర్లు,రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర మంత్రిగా, స్థానిక జిల్లా మంత్రిగా పూర్తి బాధ్యతలు తీసుకొని రానున్న 15 రోజులుజిల్లాలోనే అందరికీ అందుబాటు లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా న్నారు. సంబంధిత జిల్లా అధికారులు కూడా జిల్లా హెడ్ క్వార్టర్లలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 80 శాతం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని అన్నారు. మిగతా వరి ధాన్యం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.జిల్లాలోని441 కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం వరకు 4.59 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం వచ్చిందని 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామన్నారు. వరి ధాన్యంకొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 4వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం చేశామన్నారు.జిల్లాలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి దాదాపు రోజుకు 30 నుండి 35వరకు వాహనాలను కొను గోలు కేంద్రాలకు తరలించి ధాన్యం మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆరు గంటలకు ఒకసారి రిపోర్టులు తీసుకొని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. 233 డిసిఎం, 862 లారీలు, 297 ట్రాక్టర్లను ధాన్యం తరలించుటకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల డిఎం జితేంద్ర ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రీయ విద్యాలయానికి

## నర్సింగాపూర్‌లో స్థలం కేటాయింపు



**మొదటి పేజీ తరువాయి...** కేటాయిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇప్పటికే రూ.33కోట్లతో ఐటిఐ,ఈ ఏటీసీ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేశామని వృద్ధ ఆశ్రమం సైతం ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని మంత్రి తెలిపారు.చల్‌గల్ లోని వ్యవసాయ పరిశోధనకు సంబంధించిన వాలంతరీ భూములను 12 ఎకరాలు కేంద్రీయ విద్యాలయానికి,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్‌కి కేటాయించడం జరిగిందని మంత్రి వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాల స్థలం సరిపోదని వివాదం నేపథ్యంలో నర్సింగాపూర్ లో ప్రభుత్వ భూమి కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం చల్ గల్ మరిన్ని వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనల భవిష్యత్తు అవసరాల కోసం అక్కడి భూములను అంతకు మించి కేటాయించే అవకాశం లేదని మంత్రి తెలిపారు.నర్సింగాపూర్ భూముల ప్రతిపాదనలు జిల్లా అధికారుల ద్వారా కేంద్రీయ విద్యాలయ అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని ఎందుకు నిజామాబాద్ ఎంపీ అరవింద్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకరించాలని మంత్రి కోరారు.

# కాల్చోద్దు... కలియ దున్నితే మేలు..!

**-భూమిలో అంతమవుతున్న జీవ ఎరువులు**
**-వరిగడ్డి, మొక్కజొన్న చొప్ప మిశ్రమ పంటలకు నిప్పు**
**-గ్రామాల్లో తగ్గిన పశువులు ,తగ్గిన వరిగడ్డి ఉపయోగం**
**-వ్యయభారంతో చేనులోనే గడ్డికి నిప్పుపెడ్డుతున్న రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (26) :** ఒకప్పుడు గతంలోవ్యవసాయం అంటే ముందుగా ఎడ్లు సిద్ధం చేసుకొనివాటితో పంటపొలంలో దుక్కిదున్ని ఎరువు చెలికి జరవేసి భూమిని గొర్రుతో చదునుచేసి పంటలు వేసేవారు.కాని ప్రతి పనికియంత్రంతో పనులు చేస్తున్నారు.ఆరుగాలం కాయ కష్టం చేసి పండించిన పంటను తీసు కొని రైతులుదేశానికి వెన్నెముకగా నిలుస్తున్నారు.గతంలో రైతులు పండించిన పంటలు మనుషులకు, జీవరాశులకు వినియోగంకాగా మిగిలిన వరిగడ్డి, జొన్న, సజ్జ తదితర మిశ్రమ పంటలు పశువులకు ఆహారంగా వాడేవారు.కాలక్రమేన గ్రామలలో పశు వులు తగుముఖం పట్టడంతో అన్నదాత చేసేదేమీలేక పంట పండీన తర్వత పంటల చొప్పను,వరిగడ్డిని తెచ్చేందుకు అసక్తి చుపక పంటచేనులోనే నిప్పు పెట్టి చేతులు దులుపుకుంటున్నరు. దీంతో వాతావరణం సమతుల్యతలో మార్పులు,భూమిలోని సారం దెబ్బతిని మళ్లీ పంటకు తీవ్రముప్పు చెందిభూమి లో ఉన్న నత్తలు,ఎర్రలు, ఎండ్రిక్కాయల వంటి జీవ ఎరువులను అందించి క్రిమికీటకాలు అంతమఅంతమవు తున్నాయి.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటీకోండపుర్ ,కేశాపుర్,కోజన్ కోత్తుర్, వర్షకోండ, డబ్బ, ఇబ్రహింపట్నం,అమ్మకపెట్, ఎర్రపుర్ గ్రామలలో చాలా మంది రైతులు వ్యవసాయం పైన ఆధారపడి వేలది ఎకరలలో పండిస్తున్నారు. అందులో ఎక్కువ మంది రైతులు పంట పొలాలను నమ్ముకొని వరిపంటను పండిస్తారు. వరిపంట వంద రోజుల కాలం ఉండడంతో సేద్యాన్ని చక్కగా చేసి పంట వచ్చేంత వరకు చేసిన తరువాత పంటను తీసుకొని వరితో మిగిలిన గడ్డిని చేనులోనే నిప్పు పెట్టి మలిపంటకునారు పోసుకుంటున్నారు. దీంతో పక్కనున్న ఉపాధిహామీ, అటవీశాఖ,ఉపాధి హామీపథకం ద్వారా పెట్టిన చెట్లు కాలిపోతున్నాయి.గడ్డిని రోటవేటరుతో ఎరువుగా మార్చు కోవాలని,వరిగడ్డికి నిప్పుపెట్టడం ద్వారా భూమిసారం కోల్పోతుందని ఇప్పటికే పలుమార్లు వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు. ఇప్పటికేన రైతులు అవగాహనతో పంట కోసిన తర్వాత కోయకాలు, వరిగడ్డికీ నిప్పు పెట్టకుండ ఉండలనీ మండల ప్రజలు, పర్యవేక్షణ రక్షకులు కోరుతున్నారు.

**వరి కొయ్యలను కాల్చొద్దు.. ఇలా చేస్తే లాభం**

వరికోయ్య కాలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లు తుందని మండల వ్యవసాయ అధికా రులు పెర్కోన్నరు.వరి కోయ్యలను కాలిస్తే కలిగే ముప్పు వలన పరిణా మాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.వ్యవసాయంలో ప్రస్తుత కూలీలు కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగి స్తుండడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుంది.పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారని, తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని దహనం చేస్తున్నారు.రైతుల అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమి లోని అవశేషాలు,ఖనిజలవణాలు నశిస్తాయని భూసారానికి ముప్పు పొంచి ఉందన్నారు.

**కాల్చడం వల్ల కలిగే నష్టాలు..**

వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది.ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం,దిగుబడి తగ్గిపో తుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి.పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని,మేలు చేసే సూక్ష్మజీవు లు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు,ఉడుములు,తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతినిపంట దిగుబడులు తగ్గిపోతాయని అన్నారు.ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందిని అన్నారు.

**కలియ దున్నితే లాభాలు...**

వరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందు బాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు 2శాతం నత్రజని,4శాతం ఫాస్పరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు,మాంగనీస్, ఇనుము మరియు క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయి.నేలలో కరగని మూల కాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని,పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చు.

**నేలసారవతం తగ్గి పంట దిగుబడి తగ్గుతుంది..**

**– అకు రాజ్ కుమార్ (మండల వ్యవసాయ అధికారి ఇబ్రహింపట్నం)**



పంటలు వ్యవసాయ క్షేత్రలలో పండించినవరి, మొక్క జొన్న,సజ్జ తదితర పంటల మిశ్రమాన్ని రైతులు ఎరువుగా మార్చుకోవాలి.నిప్పు పెట్టి తగలపెట్టడంతో భుమి సారం తగ్గటం తోపాటు, భుమిలో జీవ ఎరువులు తగ్గి మలిపంట సమయంలో పంటల దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి. రైతులు పంట.మిశ్రమాలను భుమీలోనే రోటవేట్ చేసుకోనీ ఎరువు చేసుకోవాలి.

**పశువుల తగ్గడంతో గ్రాసంకు తగ్గిన డిమాండ్..**

**– నల్ల రమేష్ రెడ్డి (రైతు ఐక్యవేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షుడు)**

గ్రామాలలో ఒకప్పుడు వందల సంఖ్యలో ఎడ్లు ఉండడంతో రైతులు పండించిన మొక్కజొన్న, వరి తదితర పంటల గాసం పశువులకు దానగా ఉపయోగపడేది ఇప్పుడు గ్రామాలలో పూర్తిగా ఎడ్లు తగ్గుముఖం పట్టడంతో పశుగ్రాసానికి పెద్దగా డిమాండ్ లేదు దీంతో కొంతమంది రైతులు అవగాహన లోపంతో పంటచేలలో మిశ్రమలకు నిప్పు పెడుతున్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలి

**-జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :** రైతులు పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సహకారసంఘ కార్యలయంలో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలవ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ జీలుగ పంటను పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేయడం వల్ల నేల సారవంతత పెరగడం, సేంద్రియ పదార్థాల శాతం మెరుగు పడటం,పోషకాల లభ్యత పెరగడం మరియు రసాయన ఎరువులపై ఆధార పడటం తగ్గుతుందని రైతులకు వివరిం చారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పచ్చిరొట్ట ఎరువు సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఈకార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ జిల్లాల పవన్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, సీఈఓ మంత్రి సతీష్ ,నాయకులు నేమురి సత్యనారాయణ, ఎలేటి చిన్నరెడ్డి,సుంకె శేఖర్,రాజ్ , మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు పండ్లు పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామంలో ఎం యు పిఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంపులో మాజీ ఎస్ఎంసి చైర్మన్ మారుతి విధ్యర్డులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక,పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, రేష్మ,అంగన్వాడీ టిచర్ రోదసి ,వార్డు సభ్యులు ఎల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బస హారికను సన్మానించిన యాదవ సంఘం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామనికి చెందిన బస మల్లేష్ కుమార్తె బస హరిక మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల ఆల్ ఇండియా ఐఐటి మెయిన్స్ పరీక్షలలో 992/1000 అత్యుత్తమ పర్సంటేజ్ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థి హారిక ప్రశంసలు పొందింది.వేములకుర్తి గ్రామంలో యాదవ సంఘ బస కమ్యూనిటీ ఆధ్వర్యంలో విద్యార్థిని హారికను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు బస మహేంధర్, బష పెద్దోల మల్లెష్, బస చిన్నోల మల్లెష్, వెంపల్లి బస మల్లెష్, బస గంగమల్లయ్య,బస మనోజ్, బస మహేంధర్, బస మనోజ్ ,బస మల్లేశ్,బస సునిల్,బస మెహన్,బస అశన్న,బస చిన్నోల గంగమల్లయ్య ,బస నడ్పీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల్లోకి తీసుకోవాలి

**-జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (26) :** సస్పెండ్ చేసిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను విధుల్లోకి తీసుకోవాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి మంగళవారం అన్నారు. ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో అయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ధర్నా చేస్తున్న సమయంలో ముందు మక్కలు ,వడ్లు కొనుగోలు చేయాలని చెప్పిన డ్రైవర్ అశోక్ ను సస్పెండ్ చేయటం ఎంటని రైతుల పక్షన మాట్లాడిన అశోక్ ను విధుల్లోకి తీసుకోవాలన్నారు. డ్రైవర్ అశోక్ ను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. అతని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షం లో రైతుల సమక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని రమేష్ రెడ్డి పెర్కోన్నారు.

## వైభవంగా బోనాల పండుగ

**చురకలు విలేకరి, రాయికల్, మే 26 :** రాయికల్ పట్టణంలో మంగళవారం ఎల్లమ్మ పట్నాల సందర్భంగా బోనాల పండుగను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇంటికో బోనంతో మహిళలు తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.అనంతరం ఓడి బియ్యం పోసి మొక్కలు చెల్లించారు.పోతూ రాజులు, బైండ్ల పూజారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి బండి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్,కమిటీ సభ్యులు, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులు రోడ్ల పైకి వదిలితే కఠిన చర్యలు

**-యజమానులు రోడ్ల పైకి రాకుండా చూడాలి**
**-ధర్మపురి సిఐ రాంనర్సింహరెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి మే 26** : పశువులు రోడ్ల పై కి వదిలితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ధర్మపురి సిఐ ఎలపాటి రాంనర్సింహరెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనలతో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ రాం నర్సింహారెడ్డి ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ తో కలిసి ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న 4 పశువులను గోశాల ము తరలించారు. రోడ్ల పైకి వస్తున్నా పశువుల విషయంలో ఇప్పటికే పలుమార్లు యజమానులకు హెచ్చరికలు జారీ చేసిన వారు చర్యలు తీసుకోకపోవడం తో ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు పశువుల సంరక్షణ దృష్ట్యా చర్యలు తీసుకున్నామని సిఐ తెలిపారు.ఆవులు, ఎద్దులు, బర్రెలను బయట వదలకుండా యజమానులు తమ ఇళ్ల లో వద్దనే కట్టివేసుకోవాలని సూచన లో చేశామని వాటి ని పాటించని మూడు ఆవులను ఇంతకు ముందు గోశాలకూ తరలించడం జరిగిందన్నారు.పట్టణంలో చాలా మంది పశువుల యజమానులు బాధ్యతగా స్పందించి తమ పశువులను తీసుకెళ్లి జాగ్రత్తగా సంరక్షించుకున్నారు. అయితే కొంతమంది మంగళవారం మరల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నాలుగు ఆవులు పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు మరియు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించి దీనిపై వెంటనే స్పందించి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి . మహేష్ మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టి ఆ నాలుగు ఆవులను సురక్షితంగా గోశాలకు తరలించడం జరిగిందని సిఐ రాంనర్సింహ రెడ్డి తెలిపారు. అలాగే సంబంధిత పశువుల యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందని ఇకపై కూడా రోడ్లపై ఎవరూ లేకుండా ఒంటరిగా పశువులు కనిపించిన పక్షంలో వాటిని స్వాధీనం చేసుకొని గోశాలలకు తరలించడంతో పాటు సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ధర్మపురి పట్టణ ప్రజలు, పశువుల యజమానులు పోలీసు మరియు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణంలోశాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు పరిశుభ్రత పరిరక్షణలోభాగస్వాములు కావలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన

**-ఐసీడీఎస్ ఏసీడీపీఓ రాజశ్రీ**



**చురకలు విలేకరి,జగిత్యాల, మే 26** : జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 9వవార్డులో 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐసీడిఎస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై మంగళ వారం స్థానిక కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్లవ్వ తిరుమలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏసీడిపిఓ రాజశ్రీ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు పెళ్లి చేయడం వల్ల వారిభవిష్యత్తు దెబ్బతింటుందన్నారు.దీనివల్ల గృహదాహాలు, అభివృద్ధి లో అడ్డంకులు ఏర్పడతాయని వివరించారు.బాల్య వివాహ నిర్మూలన చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కవితలు వినిపించారు.అవగాహన కల్పించే షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు.అనంతరం విద్యార్థులకు లెక్కలు,ఆటలు,క్రీడల వంటి పోటీలు నిర్వహించి,ఆడవారు వాల్యూబల్ అనే సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ ఎం మాదేషి శిరీష, అంగన్వాడీ సూపర్ వైజర్ కవితరాణి,టీచర్లు జోత్స్న,తల్లీ తండ్రులు ,కోషోర బాలికలు,తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ టీ సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**-వినియోగదారులకు వేగంగా, పారదర్శకంగా సేవలు**
**-దరఖాస్తుల పర్యవేక్షణకు ప్రత్యేక హెచ్ఐ మానిటరింగ్ సెల్ ఏర్పాటు**
**-సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26** : వినియోగదారులకు హెచ్ (హై టెన్షన్) 11 కేవీ, 33 కేవీ మరియు ఆపై వోల్టేజ్ విద్యుత్ సర్వీసుల మంజూరును మరింత వేగవంతం చేసేందుకు సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హెచ్టీ సర్వీసుల ప్రక్రియను మరింత సరళీకృతం చేయడంలో భాగంగా కార్పొరేట్, సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా హెచ్ఎ మానిటర్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 11 కేవీ వోల్టేజ్ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలోని ఏడీఈ (కమర్షియల్) అధికారి పర్యవేక్షిస్తారని, 33 కేవీ మరియు ఆపై వోల్టేజ్ దరఖాస్తులను కార్పొరేట్ కార్యాలయంలోని ఏడీఈ (కమర్షియల్) అధికారి పర్యవేక్షణలో ఉంటాయన్నారు. టీజీ ఐపాస్ పరిధిలోకి రాని హెచ్టీ దరఖాస్తుదారులు మొదట టిజిఎన్ పిడిసిఎల్ అధికారిక పోర్టల్లో అవసరమైన పత్రాలతో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు పూర్తికాగానే ఒక ప్రత్యేక అప్లికేషన్ నంబర్ కేటాయించబడుతుందని, ఈ దరఖాస్తులు వెంటనే సంబంధిత సర్కిల్ కార్యాలయాల డాష్ బోర్డ్లో ప్రత్యక్షమవుతాయన్నారు. ఏడీఈ (కమర్షియల్) అధికారులు ప్రతిరోజూ ఈ డాష్బర్డ్ను నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. దరఖాస్తు నమోదైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన (ఫీజిబిలిటీ) మరియు ఎస్టిమేట్ల కొరకు సంబంధిత అధికారులకు పంపబడుతుందని, సర్కిల్ కార్యాలయ ఏడీఈ (కమర్షియల్) క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి మౌలిక సదుపాయాల లొకేషను స్వయంగా సందర్శిస్తారన్నారు. 33 కేవీ మరియు ఆపై వోల్టేజ్ పరిధిలోని ఎస్టిమేట్లకు కార్పొరేట్ కార్యాలయ ఉన్నతాధికారులు అనుమతులు మంజూరు చేస్తారన్నారు. 33 కేవీ దరఖాస్తుల ఫీజిబిలిటీ అనుమతుల కోసం హైదరాబాద్ లోని సిఈ కమర్షియల్ కార్యాలయానికి ఆన్లైన్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. 11 కేవీ వోల్టేజ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఫీజిబిలిటీ ఉన్న పక్షంలో రెండు రోజుల్లోనే పోర్టల్లో అప్లోడ్ చేస్తారని, ఒకవేళ సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల సాధ్యపడకపోతే, ఆ వివరాలను దరఖాస్తుదారునికి ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారన్నారు. 33 కేవీ మరియు ఆపై వోల్టేజ్ దరఖాస్తులను కూడా నిర్దేశిత సమయపాలన ప్రకారం పరిశీలించి, అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుతో సర్వీసులు మంజూరు చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో విధానం వల్ల వినియోగదారులు ప్రతి చిన్న పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుండే తమ దరఖాస్తు స్థితిని ట్రాక్ చేసుకోవచ్చని ఎస్ఈ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ శాఖలో పారదర్శకత మరింత పెరుగుతుందని, దరఖాస్తుల తాజా సమాచారం ఎప్పటికప్పుడు వినియోగదారుల మొబైల్కు ఎస్ఎంఎస్ రూపంలో అందుతుందని ఆయన వివరించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం అభినందనీయం

**-రాయికల్ ఎంపీడీఓ చిరంజీవి**



**చురకలు విలేకరి, రాయికల్, మే 26 :** గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఐదులక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం అభినందనీయమని రాయికల్ ఎంపీడీవో చిరంజీవి అన్నారు. మంగళవారం రాయికల్ మండలం మైతాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ సొంత డబ్బులతో 8 మంది పారిశుద్ధ్య కార్మికులకు 5లక్షల ప్రమాద బీమా పాలసీ బాండ్లను,సానిటేజరీ కిట్లను పంపిణీ చేశారు.నిరుపేద కుటుంబాలకు చెందిన పారిశుధ్య కార్మికులకు ప్రమాదబీమాతో కుటుంబానికి అండగా ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో వార్డ్‌సభ్యులు బొమ్మెన లక్ష్మి బాబు,బూస గంగమల్లయ్య,కొల్ల ప్రమీల నారాయణ,లింగంపల్లి లక్ష్మణ్, నేమిల్ల లత స్వామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో జారిపడి వృద్ధురాలు మృతి

**చురకలు,విలేఖరి,వెల్గటూర్, మే 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంశాఖాపూర్ కు చెందిన ఇత్తినేని లక్ష్మి70, అనునామె ఇంట్లో స్నానికి వెళ్లి జారిపడగా తల వెనుక భాగం గాయం కావడంతో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మృతురాలు లక్ష్మీ గత రెండు సంవత్సరాలుగా శాఖాపూర్ లోని ఒక అద్దె ఇంట్లో ఒంటరిగా నివాసంఉంటుంది,మంగళవారం ఇంటినుంచి దుర్వాసనరాగా ఇంటి యజమాని ఇటిక్యాలలో ఉన్న వృద్ధురాలు కూతురు బుద్దే అనితకు సమాచారం ఇవ్వగావెంటనే ఆమె వచ్చి ఇంటి తలుపులు తెరచి చూడగా స్నానం చేస్తూ పడిపోయి మృతిచెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచా రం ఇవ్వగా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.వృద్ధురాలు కుమార్తె బుద్ధె అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ధర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## నిందితులకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** జిల్లా లో గంజాయి సరఫరా మరియు అమ్మకానికి పాల్పడిన నిందితులు కుల్దీప్ రవి కుమార్, పాంగి లైకస్ల పై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 10,000 జరిమానా విధిస్తూ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి జి.సునీత రవీంద్రరెడ్డి తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూడూరు గ్రామ శివారులో 2021 ఫిబ్రవరి 18న ఎస్.ఐ శివ కృష్ణ తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటో లో ఉన్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా ఆటో దగ్గరికి వెళ్లేసరికి ఆటో ఉన్న నిందితులు పోలీస్ వారిని చూసి పారిపోగా ఆ యొక్క ఆటోను ఆపి తనిఖీ చేయగా, అందులో గంజాయి ప్యాకెట్లు గుర్తించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో పంచనామా నిర్వహించి 8 గంజాయి ప్యాకెట్లు ఒక్కొక్కటి రెండు కిలోల చొప్పున మొత్తం 16 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని అనంతరం నిందితుల పై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అప్పటి మల్యాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ కిషోర్ దర్యాప్తు పూర్తి చేసి చార్జ్షీట్ న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం మంగళవారం 7వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి నిందితులను దోషిగా నిర్ధారించి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రూ. 10,000 జరిమానా విధించారు. జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా మరియు అమ్మకాలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం పోలీస్ శాఖ సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణకు నిదర్శనమని తెలిపారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ హారీష్, సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, కిరణ్ కుమార్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ధర్మం కోసం ప్రతి భారతీయుడు పనిచేయాలి

**-ధృతరాష్ట్రుడికి దృష్టినిచ్చి తన విశ్వరూపాన్ని చూపించాడు పరమాత్మా**
**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** కళ్ళులేని దృతరాష్ట్రుడికి దృష్టినిచ్చి పరమాత్మా తన విశ్వరూపాన్ని చూపించారని శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుండి 28 వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం నిర్వహించబడుతుంది. ఈ సందర్బంగా మంగళవారం శ్రీశృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ ప్రవచనాలను ఎంతో చక్కగాభక్తులకు భోదించారు. సకాలంలోవర్షాలు కురవడం చెరువులు కుంటలు సమృద్ధిగా నిండడం కూడా ఆ భగవంతుడి అనుగ్రహామేనన్నారు. సిరిసిల్ల హెచ్బిడిఎస్పీ వెంకటేశ్వర్లు ,ఎన్పిడిసిఎల్ సూపరీటెండెంట్ వేణు మాదవ్ డిఈ ఆంజయ్యలు మహా భారత జ్ఞానయజ్ఞంను మంగళవారం సందర్శించగా సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ అద్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి,కార్యదర్శి నగుబోత్ శ్రీనివాస్ గుప్తా,గంప నాగేంద్ర గుప్తా, రామ్‌రెడ్డి సార్ ద్యాపదేవయ్య యాదవ్ లు శాలువాలు కప్పి సన్మానించి హారేరామ హారేరామ న్మామస్మరణ జ్ఞాపికలను వారికి అందజేశారు. ఈ సందర్బంగా పాల్గొన్న భక్త కోటికి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మహా భారత జ్ఞానయజ్ఞంలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ ఇందిరా రాణి గన్న పద్మారెడ్డి శ్రీవేణు గోపాలస్వామి గోదాగోష్టి మహిళా భక్తులు విష్ణుసహాస్ర నామాలు భక్తి శ్రద్దలతో చదివారు,స్వామి వారికి ట్రస్ట్ అద్యక్షులు లక్ష్మారెడ్డి హారతినిచ్చారు.

# ఐకెపి వివోఏల శ్రమకు తగ్గ వేతనం అందించాలి

**-తెలంగాణ ఐకెపి వివోఏ ల జాయింట్ యాక్షన్ కమిటీ నిరవధిక సమ్మె**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 26 :** ఎల్లారెడ్డిపేట మండల తెలంగాణ ఐకెపి వివోఏల జాయింట్ యాక్షన్ కమిటీఆధ్వర్యంలో నిరవధిక సమ్మె తేది19-5-2026 నుండి ప్రారంభించడం జరిగింది. ఇందులో ఐకెపి వివోఏ శ్రమకు తగ్గ వేతనం అందించాలని ఐకెపి వివోఏ లకు కనీస వేతనం20,000/-ప్రభుత్వం చెల్లించాలని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప జేయాలని అర్హులైన ఐకెపి వివోఏలను సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని వివోఏ లకు సాధారణ ఆరోగ్యభీమ భద్రత కల్పించాలని. 58జీవోను సవరించాలని ట్యాబులు నెట్వర్కింగ్ సౌకర్యం కల్పించాలని ఐకెపి వివోఏలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కొప్పుల రమ ఉపాధ్యక్షురాలు దొమ్మిటి రేణుక కార్యదర్శి నాయిని నీలిమ కోశాధికారి ఆడెపు శోభారాణి సహాయ కోశాధికారి తాటికొండ లావణ్య ఎల్లారెడ్డిపేట మండల ఐకెపి వివోఏలు పాల్గొన్నారు. సమ్మెకు మద్దతు తెలిపి చల్ల పేకెట్లు అందజేసిన మాజీజెడ్పిటిసి ఎల్లారెడ్డిపేట మండల ఐకెపి వివోఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సమ్మె చేస్తున్న వారికి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్న వారికి చల్ల ప్యాకెట్లను తన సొంత ఖర్చులుతో వారికి పంపిణి చేశారు.

# చెవిలో పువ్వు పెట్టుకుని వివోఏలు నిరసన

**-సమ్మెకు అనుమతి ఇవ్వాలని ఎస్సైకి వినతి పత్రం అందజేసిన వివోఏలు**



**చురకలు విలేఖరి వీణవంక మే 26 :** వీణవంక మండల కేంద్రంలో జీవనజ్యోతి మహిళా సమైక్యమండలి కార్యాలయం ఎదుట మహిళలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమైక్య అధ్యక్షురాలు నరహరి శ్రీలత, ఎలుకపల్లి అర్చన, గాజుల లావణ్య మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ప్రతినిత్యం పని భారమైనప్పటికీ గ్రామంలో సేవలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ ..20వేల జీతం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 18 నుండి సమ్మె చేస్తున్నామని అధికారులకు సైతం వినతి పత్రం అందజేయడం జరిగిందని మేము చేస్తున్న సమ్మెకు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని శాంతియుతంగా సమ్మె చేసుకునేందుకు పరిమిషన్ ఇవ్వాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతికి సంఘ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు.

**సైబర్ క్రైమ్ పై అవగాహన: వీణవంక ఎస్ఐ తిరుపతి**

వీణవంక మండలంలోని అన్ని గ్రామాల వివోఏలతో ఎస్సై తిరుపతి సైబర్ నేరాలపై అవగాహనను నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి మహిళతో వివో ఏలు సంబంధాన్ని కలిగి ఉంటారని ప్రతి ఒక్కరితో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్‌నేరాల గురించి అవగాహన కల్పించడంతోపాటు వారి వాట్సాప్ కు సంబంధించిన ఫోన్ కు సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు యువతుల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని వారి సూచించారు.

# లిఫ్ట్‌లో ఇరుక్కున్న సిరిసిల్ల డీఆర్డీఏ ఎపిడి అధికారి

**-ఊపిరి ఆడటం లేదని తోటిఉద్యోగులకు ఫోన్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 26 :** సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలోని లిఫ్టులో డీఆర్డీఏ ఎపిడి అధికారి కూర నర్సింహులు ఇరుక్కున్నారు. విధులకు హాజరయ్యేందుకు మంగళవారం కలెక్టరేట్ కు చేరుకున్న ఆయనపై అంతస్తుకు వెళ్లడానికి లిఫ్ట్ ఎక్కారు. సాంకేతిక కారణాలతో లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది. శ్వాస ఆడడం లేదు అంటూ తోటి ఉద్యోగులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సుమారు గంటన్నర తర్వాత సాంకేతిక నిపుణులు లిఫ్ట్ నుంచి ఆయనను బయటకు తీసుకొచ్చారు. దీంతో ఏం జరుగుతుందోనని ఉత్కంటగా ఎదురుచూసిన కలెక్టరేట్ ఉద్యోగులు..చివరకు అధికారి క్షేమంగా తిరిగి రావడంతో అంత ఊపిరిపీల్చుకున్నారు.

# ప్రత్యేక చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్‌బి డిఎస్పీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** గంభీరావుపేట జిల్లా సరిహద్దులోని పెద్దమ్మ స్టేజి వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు సిరిసిల్ల ఎస్‌బి డిఎస్పీ వెంకటేశ్వర్లు మంగళ వారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటేశ్వర్లు చెక్ పోస్ట్ వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# నిర్మల్, భైంసా డివిజన్లలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 26 :** నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు జిల్లాలోని రెండు సబ్ డివిజన్లలో నిర్మల్,భైంసా సబ్ డివిజన్లలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భైంసా సబ్ డివిజన్‌లోని భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ బూరి గ్రామంలో,నిర్మల్ సబ్ డివిజన్ పెంబి మండలంలోని బావాపూర్ (ఆర్) గ్రామాల్లో, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామ భద్రత,నేరాల నివారణ,యువత భవిష్యత్తుపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగాసరైన పత్రాలు లేని 135 ద్విచక్ర వాహనాలను, రెండు కార్లను,ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతే కాకుండా వాహనాలకు సంబంధించిన పూర్తి సరైన పత్రాలు కలిగి ఉండాలని ప్రజలకు సూచించడం జరిగింది. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు తీసుకుంటూ మొత్తం పెండింగ్‌లో 105 చలాన్లు వసూలు చేసి,చలాన్లకు సంబంధించి మొత్తం 18,275రూపాయల నగదు వసూలు చేయబడింది. ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి పూర్తిగా వివరించి,ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలపడం జరిగింది. అంతే కాకుండా గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు,గంజాయి వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ డీఎస్పీ, భైంసా ఏఎస్పీ, పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై ప్రజలకు వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, భైంసా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# "బాల్య వివాహాలు భవిష్యత్తును చిదిమేస్తాయి"

**-మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 26 :** బాల్యవివాహాలను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించవద్దని, ఇవి బాలికల భవిష్యత్తును చిదిమేస్తాయని, శారీరకంగా మానసికంగా ఎదగని బాలికలను కృంగదీస్తాయని స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ ఆర్ సుహాసిని అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మహిళా వారోత్స వాల సందర్భంగా జరిగిన సమావేశం లో ఆమె మాట్లాడారు. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం ఒక సంప్రదాయం కాదని అది బాల్యంపై జరిగే అన్యాయం అని అన్నారు. బాలిక చేతిలో పుస్తకం ఉండాలి పెళ్లితాళి కాదు అని సూచించారు. బాల్య వివాహాలపై ప్రజల్లో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో మరింత చైతన్యం రావాలని అన్నారు. పెళ్లిళ్లు బాల్యంలో చేయకుండా వారిని చదువు వైపు ప్రోత్సహించి తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కిషన్, సిడిపిఓ సుగుణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ శ్రవణ్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు మారాలి

**-వృత్తి నైపుణ్యంపై ప్రత్యేక శిక్షణ అవసరం**
**- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**
**-యూనియన్‌పై సభ్యులకు నమ్మకం కలిగించాలి**
**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ, మే 26 :** మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరచు కోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ భవనం లో హనుమకొండ జిల్లా నూతన టీయూడబ్ల్యూజే కమిటీ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కార్యదర్శి ఊటుకూరు సాయిరాం, కోశాధికారి విష్ణువర్ధన్‌లు మీడియా అకాడమీ చైర్మన్‌ను శాలువా,పుష్పగుచ్ఛంతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించిన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కమిటీ ప్రతిపాదన మేరకు జిల్లాలో ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లో జర్నలిస్టులకు రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో ఆసక్తి గల జర్నలిస్టు లు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా యూని యన్ కృషిచేయాలని సూచించారు. అనంతరం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. యూనియన్‌పై ప్రతి సభ్యుడికి నమ్మకం కలిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రమశిక్షణతో పని చేస్తూ సంఘం పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో నిర్వహించనున్న సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలను హనుమకొండ జిల్లా యూనిట్‌తో పాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులం దరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా సంఘం కృషి చేస్తుందని, సమస్యలు ఉంటే రాష్ట్రనాయకత్వానికి నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బోల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అనుకూల ఓటర్ల తొలగింపునకు కేంద్రం కుట్ర



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 26 :** కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితాను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం పట్ల కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇంచార్జీ, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ,కాంగ్రెస్ అనుకూల ఓటర్లను తొలగించే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగు తున్నాయని,ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ ఓటర్ల ను తొలగించే కుట్రలు జరుగుతున్నాయ న్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే ఈ తరహా చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు .కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా అప్రమత్తం గా ఉండి ప్రతి ఓటరును కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఓటరు జాబితాలను పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరిగినా వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల ఓటు హక్కును రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సర్ పై మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహిం చడమే కాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ కవ్వం పల్లి కోరారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల కు పార్టీశ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ,ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాల ని సూచించారు. జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లు తొలగింపునకు గురికాకుండా చూడటంతోపాటు కొత్తవారిని ఎక్కువ సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయిం చడం కూడా మనకు అంతే ముఖ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,సుధగోని లక్ష్మి నారా యణ,మండలపార్టీ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,బండారి తిరుపతి,బండారి రమేశ్,లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేసిన సర్పంచ్

**-గొల్లపల్లి న్యూ బైపాస్‌లోని పెద్దమ్మ టెంపుల్ దగ్గర పందుల బెడద అనే వార్తకు స్పందన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 26 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి న్యూ బైపాస్ రోడ్డు లోని పెద్దమ్మ టెంపుల్ దగ్గర ఊర పందుల బెడద అనే శీర్షికతో 25వ తేదీన చురకలు సాయంకాలం దినపత్రికలో వచ్చిన వార్త కథనాన్ని స్పందించి గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామస్తుల సమక్షంలో పందుల పెంపకం దారులను అక్కడికి పిలిపించి ఐదు రోజులలో పందులను ఇక్కడ లేకుండా దూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసినట్లు సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు.

## బాల్యవివాహాల నిర్మూలనపైన అవగాహన కార్యక్రమం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 26 :** మంథని మండలంలోని గుంజపడుగు మరియు నాగారం గ్రామాలల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన పైన ఉపాధి హామీ కూలీలకు మరియు గ్రామ పంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు, గ్రామస్తులకు, కార్మికులకు అవగాహన కల్పిస్తూ అలాగే బాల్య వివాహాల వల్ల జరిగే నష్టం మరియు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లేష్, సంధ్య, సిడిపిఓ పుష్పలత,అంగన్వాడీ సూపర్వైజర్ మరియు టీచర్లు, పంచాయతీ కార్యదర్శి బి.వికాస్ పాల్గొన్నారు.

## లింగాపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**-25 లీటర్ల గుడుంబా పట్టివేత**
**-1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 26 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్, బెల్లంపల్లి టూ టౌన్, తాళ్ల గురిజాల ఎస్సైలు చిలుముల కిరణ్ కుమార్, బండి రామకృష్ణ ల ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల తనిఖీలలో గ్రామంలోని భూక్య రంజిత్ వద్ద 20 లీటర్ల గుడుంబా, బానోతు వాగేష్ వద్ద ఐదు లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. 1200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సిఐ హనూక్ గ్రామస్తులతో మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారుచేసిన, విక్రయించిన నేరమని అవగాహన కల్పించారు. గుడుంబా తయారీ, విక్రయంలో ఎవరైనా పాల్గొంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ, వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వల్ల నష్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ధాన్యం కొనుగోళ్లు మరింత త్వరగా పూర్తి చేయాలి

**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**
**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 26 :** ధాన్యం కొనుగోళ్లు మరింత త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళ వారం బీర్ పూర్ మండల కేంద్రం, తాళ్ల ధర్మారం, కొల్వాయి, గ్రామల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షం గా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిటి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ఫేస్ అథాంటికేషన్ ప్రక్రియ పరిశీలన



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 26 :** జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న చేయూత పెన్షన్ల ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వయస్సు పైబడటం వల్ల వేలిముద్రలు పడని వృద్ధులు, సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అధునాతన ఆధార్ ఫేస్ రీడర్ మొబైల్ యాప్ ప్రక్రియను, బయోమెట్రిక్ ప్రక్రియను ఆమె పర్య వేక్షించారు. అధికారులు మొబైల్ ఫోన్ల ద్వారా లబ్ధిదారుల ముఖాలను స్కాన్ చేస్తూ డిజిటల్ ధృవీకరణ పూర్తి చేస్తున్న విధానాన్ని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు సజావుగా అందాలనే ఉద్దేశంతోనే ఈ అథెంటికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే వృద్ధులకు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎండ తీవ్రత దృష్ట్యా అవసరమైన వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరికీ పెన్షన్ ఆగిపో కూడదని, ప్రతి ఒక్కరి అథెంటికేషన్ ను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇట్టి ప్రక్రియ వార్డు వారిగా వార్డు అధికారులకే వేగముగా ప్రక్రియ పూర్తి చేస్తున్నామని, లబ్ధిదారులు అందరూ వారి వారి వార్డుల యందు ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, కూతురు శేఖర్, కూతురు రాజేష్, కమలుద్దిన్, మేనేజర్ రషీద్, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బక్రీద్ ఏర్పాట్లపై చైర్పర్సన్ సమీక్ష



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 26 :** జగిత్యాల మున్సిపల్ కార్యాల యంలో మంగళవారం బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ జీనత్ పర్వీన్ మునీరోద్దిన్, ముస్లిం కౌన్సిలర్లు, ముస్లిం కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడు తూ పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్క రించుకొని జగిత్యాల పట్టణంలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపు కునే బక్రీద్ పండుగను జగిత్యాల పట్టణంలో ప్రశాంతమైన, ఆహ్లాదకర మైన వాతావరణంలో జరుపుకోవాలనేదే మా ఉద్దేశ్యం అని, మున్సిపాలిటీ తరపున అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేస్తామని తెలిపారు. మైనారిటీ సోదర సోదరీమణులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఖాజా కమలోద్దీన్, షాహిన్ బేగం, అనీస్ కుతేజా, క్యాదాసు నవీన్, వేముల శ్రీనివాస్, వసీక్ ఉద్దీన్ అన్సారీ, కో ఆప్షన్ సభ్యులు తస్లీం సుల్తానా, ముస్లిం మైనారిటీ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్ బారీ, మైనారిటీ కమిటీ సభ్యులు, ఏఈ లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ రాము, టి.యం.సి రజిత, ఆర్పిలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై

# వేటు వేయడం సరికాదు



**డ్రైవర్ అశోక్ తో ఫోన్ లో మాట్లాడిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 26 :** ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి డాక్టర్ భోగ శ్రావణి అన్నారు. మంగళవారం డ్రైవర్అశోక్‌ను పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని ప్రతి సామాన్య ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఇలా ప్రశ్నించిన ప్రతి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే డ్రైవర్ అశోక్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ స్థానిక నాయకుల సహకారంతో డ్రైవర్ అశోక్‌తో సెల్‌ఫోన్ ద్వారా మాట్లాడారు. పరిస్థితిపై పరిశీలన జరిపారు. పార్టీ తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వ మేనని, తమ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే డ్రైవర్ అశోక్ ఉద్యోగాన్ని రెగ్యులరైజ్ చేస్తామని పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో జగిత్యాల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, సుంచు సురేష్, శ్రీపతి రమేష్, పవన్ సింగ్, ఇట్యాల రాము, సిరిపురం శ్రీనివాస్ గట్టపల్లి జ్ఞానేశ్వర్, కా సేట్టి తిరుపతి, శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 26 :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ ను జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సందరి ?శంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ సెంటర్లో నిల్వ ఉన్న వడ్లను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ సర్పంచ్ సుభాష్, బిఆర్ఎస్ నాయకులు గంగా రెడ్డి, మల్లేశం గౌడ్, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, నర్సయ్య, రైతులు తదితరులున్నారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 26 :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజామున కోనేరు లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేల మంది భక్తులు విచ్చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, అరుణ్, అనిల్, లక్ష్మణ్ ప్రసాద్ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి భక్తులకు ఇలాంటి అసౌకర్యం కల్గకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, మే 26 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా వారోత్సవా లను పురస్కరించుకొని వెల్లుల్ల, జగ్గసాగర్ సెక్టర్లోని మండల ఆత్మకూర్, రాజేశ్వరరావుపేట గ్రామాలలో బాల్యవివాహ నిర్మూలన చట్టం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళలతో ఏర్పాటు చేసిన సదస్సులో సూపర్వైజర్ షమీ సుల్తానా, హేమలత మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరం నిండిన తర్వాతనే వివాహం చేయాలని తల్లిదండ్రులకు, కిశోర బాలికలకు, బాల్య వివాహాల వలన వచ్చే కష్టనష్టాలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శన జరిపారు. బాల్య వివాహల వాళ్ల చిన్న వయసులోనే కుటుంబ భారం, మధ్యలోనే చదువు మానేయడం, గర్భదార సమయంలో తల్లి శిశుకు ప్రాణప్రాయం తప్పదని తెలిపారు. బాల్య వివాహలకు ప్రతేక్షంగా పరోక్షంగా ఎవరు సహాయం చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఇందులో గ్రామ సర్పంచులు కాట లక్ష్మి, చిట్యాల రాజారాం, ఉపసర్పంచులు కసాడి తిరుపతి, రచన, జిపిఓలు , కార్యదర్శిలు, పిల్లలు తల్లులు, అంగన్వాడి టీచర్లు ఆయాలుమహిళలు పాల్గొన్నారు.

# డంప్‌యార్డ్ రద్దుపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలి

**-సీడీఎంఏ శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 26 :** హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లి గ్రామంలో ప్రతిపాదిత డంప్ యార్డ్ ఏర్పాటును వెంటనే రద్దు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో సీడీఎంఏ శ్రీదేవి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంత ప్రజలు, జేఏసీ నాయకులు, వివిధ ప్రజాసంఘాలు కలిసి డంప్ యార్డ్ రద్దు కోసం గత కొంతకాలంగా ఆందోళనలు, నిరసనలు,నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న ప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైనహామీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా డంప్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నించడం పూర్తిగా ప్రజా వ్యతిరేకచర్య అని విమర్శించారు. డంప్‌యార్డ్ కారణంగా పరిసర గ్రామా ల్లో గాలి,నీరు,భూమి కాలుష్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, చెత్త నుంచి వెలువడే విషపూరిత వాయు వులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు, గర్భిణీలు శ్వాసకోశ సమస్యలు,చర్మవ్యాధులు, అంటు వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు గురయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు పాడైపోవడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమై రైతులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. హుజురాబాద్ ప్రజల ఆవేదనను,జేఏసీ నాయకుల విన్నపాల ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల తరఫున ఎన్నోసార్లు ప్రభుత్వ పెద్దలకు, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన జీవో లేదా అధికారిక ప్రకటన విడుదల కాకపోవడం వెనుక కారణాలు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే డంప్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగని ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీడీఎంఏ శ్రీదేవి గారిని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే హుజురాబాద్ ప్రజలతో కలిసి మరింత ఉద్ధృతమైన ఉద్యమానికి సిద్ధమవుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

## నేడు మంథని నియోజకవర్గ సమీక్ష సమావేశం

**-హాజరుకానున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు**

**-మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 26 :** మంథనిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం బుధవారం ఏర్పాటు చేయనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు హాజరుకానున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 5:30 గంటలకు మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, మండల, కమిటీ ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించబడునని, ఈ సమావేశానికి శ్రీను బాబు హాజరుకానున్నారని మంథని నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ లు పార్టీ ముఖ్య నాయకులు, ఆశవాకులు తప్పనిసరిగా సమయానికి హాజరుకావాలని అయన కోరారు.

# రెండు రోజుల్లో హత్య కేసును ఛేదించిన హాజీపూర్ పోలీసులు

**-భార్యతో పాటు నలుగురు నిందితుల అరెస్టు**

**-వివరాలు వెల్లడించిన మంచిర్యాల డిసిపి భాస్కర్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 26 :** రెండు రోజుల్లో రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన హత్య కేసును హాజీపూర్ పోలీసులు చేదించారు. వ్యక్తిని దారుణంగా హత్య చేసిన భార్య తో పాటు నలుగురు నిందితులను మంగళవారం అరెస్టు చేశారు. హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటన సుపారి హత్యే అని వెల్లడైంది. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామం, ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన సాయిని కుమార్ అనే వ్యక్తి మృతి పై అతని తల్లి సాయిని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. ఫిర్యాదులు తన కుమారుడికి రూ 60 వేలు అప్పుగా ఇచ్చిన రామ్ మల్లేష్ పై అనుమానం వ్యక్తం చేసింది. దీంతో పోలీసులు కూపీ లాగారు. గుడి పేట గ్రామానికి సాయిని భారతి కి అదే గ్రామానికి చెందిన లగిశెట్టి సురేందర్ తో అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం భారతి భర్త అయిన మృతుడు సాయిని కుమార్ కు తెలిసి మద్యానికి బానిసై ఇంట్లో గొడవలు జరిగాయి. మృతుడు సాయికుమార్ అధికంగా మద్యం సేవించడం వల్ల అప్పులు పెరిగి గుడి పేటకు చెందిన రామ్ మల్లేష్ వద్ద రూ 60 వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు. అప్పు చెల్లించకపోవడంతో రామ్ మల్లేష్ పలుసార్లు సాయిని కుమార్ ఇంటికి వెళ్లి గొడవ చేశారు. అప్పు చెల్లించకపోతే సాయిని కుమార్ ను చంపేస్తానని బెదిరించినట్లు దర్యాప్తు లో తేలింది. ఈ క్రమంలో మృతుడి భార్య సాయిని భారతి కి రామ్ మల్లేష్ తో పరిచయం ఏర్పడింది. తన భర్తను హత్యచేస్తే అక్రమ సంబంధానికి అడ్డు తొలగిపోతుందని భావించి భారతి, సురేందర్ కలిసి పథకం రచించినట్లు వెల్లడైంది. అనంతరం మృతుడి పేరిట పలు జీవిత బీమా పాలసీలు తీసుకొని రామ్ మల్లేష్ తో సాయిని కుమార్‌ను చంపేందుకు రూ 10లక్షలతో ఒప్పందం కుదుర్చుకొని, ఏప్రిల్ నెలలో రెండు లక్షల రూపాయలు అడ్వాన్సుగా చెల్లించారు. రామ్ మల్లేష్ ఒక్కడే హత్య చేయలేదని భావించి శ్రీరామ్ కుమారులు సహకరించమని కోరాడు. వేసుకున్న పథకం ప్రకారం ఈ నెల 22న రాత్రి ముల్కండ్ల గ్రామ శివారులో మృతుడు సాయిని కుమార్ కు మద్యం తాగించి ఇనుప సుత్తితో బలంగా తలపై బాధి హత్య చేశారు. ఈ ఘటన రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహాన్ని, మోటార్ సైకిల్ ను రోడ్డుపై పడేసి పరారయ్యారు. పోలీసుల దర్యాప్తులో నిందితుల వద్ద నుండి ఒక హీరో హోండా స్పెండర్ మోటర్ సైకిల్, ఫోన్లు పెద్ద మొత్తంలో నగదు, బీమా ఇన్సూరెన్స్ కు సంబంధించిన పాలసీ చెక్కులు స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే వేగవంతమైన దర్యాప్తు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితమైన నిగా ఆధారంగా తక్కువ సమయంలో హత్య కేసును చేదించిన మంచిర్యాల ఏసిపి ఆర్ .ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, దర్యాప్తులో సహకరించిన హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సదానందం, కానిస్టేబులు గంగాధర్, చంద్రశేఖర్ లను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఓసి జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా పూసల ప్రభావతి రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 26 :** ఓసి జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా హుజురాబాద్ కు చెందిన పూసల ప్రభావతి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందిస్తున్నారు. ఎలుకతుర్తి మండలం జీలుగుల గ్రామానికి చెందిన ప్రభావతి రెడ్డి హుజురాబాద్ లో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. ఆమె బి ఆర్ ఎస్ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాజకీయాలకతీతంగా ఆమెకు అన్ని వర్గాలతోనూ సంబంధాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన ఎన్నికకు, నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఓసీలలోను నిరుపేదలు ఉన్నారని, వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనుకున్న సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి లలోని నిరుపేదలకు ప్రభుత్వాల నుండి మరింత సహకారం అందాల్సి ఉందని అన్నారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లను పగడ్బందీగా అమలు చేయాల్సి ఉందని అన్నారు. రాజకీయంగా ఓసీలకు ఉన్న అవకాశాలను వారికే ఇవ్వాలని ఇందుకోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రభావతి రెడ్డి స్పష్టం చేశారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం..!

**-పోలీసుల చొరవతో తప్పిన ప్రమాదం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, 26 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం చిన్నభూదే గ్రామానికి చెందిన గుంపుల భాగ్యలక్ష్మి అనే మహిళ పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తమ ట్రాక్టర్ దొంగతనం జరిగిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తమను వేధిస్తున్నారని బాధితురాలు స్టేషన్ ఎదుట బైఠాయించి ఆందోళన చేసింది. పురుగుమందు డబ్బాతో ఆందోళన చేస్తూ తాగేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆమెను వారించి పురుగుమందు డబ్బాను లాక్కున్నారు. నెన్నెల్ మండలానికి చెందిన ఓ వ్యక్తికి డబ్బులు ఇవ్వాలని, అతనికి డబ్బులు ఇచ్చి పేపర్ రాసి ఇచ్చాకే ట్రాక్టర్ అప్పజెప్తామని పోలీసులు బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించింది. గత నెల 15న తమ టిఎస్ 19 టిఎ 4975 నెంబర్ గల ట్రాక్టర్ గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లో నుండి ఎత్తుకెళ్లారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తమ ట్రాక్టర్ ను వెతికి పెట్టాలని పోలీసులను వేడుకున్న పట్టించుకోవడంలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 26 :** బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని ఐ.డీ.ఓ.సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలోనిర్వహించిన స్నేహ బాలల హక్కుల సదస్సు మరియు మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డి.ఆర్.డి.ఓ పిడి బాలకృష్ణ, డి.డబ్ల్యూ.ఓ మల్లీశ్వరి ,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.